సాక్షి శ్రీసత్యసాయి జిల్లా

గురువారం । 5 । జూన్ । 2025



రైతులపై సోలార్ పిడుగు

సోలార్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం జిల్లా రైతులకు తెలియకుండానే వారి భూముల్లో సర్వే చేస్తోంది. జీవనాధారం కోల్పో తామని రైతులు గగ్గోలు పెడుతున్నారు. 11లో



చీనీ టన్ను రూ.32,150

అనంతపురం మార్కెట్ యార్డులో బుధవారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.32,150, కనిష్టంగా రూ.3 వేల ప్రకారం ధర పలికాయి.

గరిష్టం/కనిష్టం
37.6°/21.8°

జిల్లాలో బుధవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. గాలివేగం తగ్గి ఉక్కపోత పెరిగింది. ఆకాశం పాక్షికంగా మేఘావృత మైంది. గంటకు 6 నుంచి 10 కి.మీ వేగంతో నైరుతి దిశగా గాలి వీచింది.

న్యూస్‌రీల్

జాతీయ రహదారి పనుల్లో నాణ్యత పాటించాలి

- ఎన్‌హెచ్ -544జీ పనులను పరిశీలించిన కలెక్టర్ చేతన్



కోడూరు తోపు సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

చిలమత్తూరు: జాతీయ రహదారి పనుల్లో నాణ్యత పాటించాలని కలెక్టర్ చేతన్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన కోడూరు థామస్ మన్రోతోపు నుంచి విజయవాడ వరకూ ఆరు లేన్లతో నిర్మిస్తోన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్- 544జీ) పనులను పరిశీలించారు. అదే విధంగా కోడూరు తోపు నుంచి నిర్మిస్తోన్న మరో రహదారి (ఎన్‌హెచ్-716జీ) నిర్మాణ పనులనూ పరిశీలించారు. 24.3 కి.మీ పొడవుతో నిర్మిస్తున్న ఈ రహదారి కోసం రూ.595 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఫిబ్రవరి 2026 నాటికి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట ఎన్‌హెచ్ఏఐ పీఐయూ కడప ఇన్ సైట్ ఇంజినీర్ రామకృష్ణ, ఎంఎస్ ధ్రువ్ కన్సల్టెన్సీ ప్రతినిధి జగన్‌మోహన్ రెడ్డి, రెసిడెంట్ ఇంజినీర్ ఈశ్వరరావు, సర్వే ఇంజినీర్ ప్రభాకరన్, డీబీఎల్ కాంట్రాక్టర్ మనీష్ చంద్ర దీక్షిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శభాష్... దీక్షిత్

- ఐఎఫ్ఎస్‌కు ఎంపికకావడంపై తెలంగాణ గవర్నర్ అభినందన



తెలంగాణ గవర్నర్ నుంచి మెమొంటో అందుకుంటున్న దీక్షిత్

అమరాపురం: గ్రామీణ ప్రాంతంలో పుట్టినా.. అఖిల భారత సర్వీస్ (ఐఎఫ్ఎస్)కు ఎంపికైన దీక్షిత్‌ను తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ అభినందించారు. అమరాపురం గ్రామానికి చెందిన పద్మ, ఈశ్వర్ప కుమారుడు దీక్షిత్ ఇటీవలే ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన విషయం తెలిసిందే. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో అఖిల భారత సర్వీసులకు ఎంపికైన వారిని ఆ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ సన్మానించారు. ఈ క్రమంలో ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన దీక్షిత్‌కు మెమొంటో అందజేసి అభినందనలు తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో 30వ ర్యాంకు సాధించడం గర్వ కారణమన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత ప్రజలకు, రాష్ట్రానికి సేవ చేయాలని గవర్నర్ సూచించారని దీక్షిత్ తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ కార్యదర్శి ధనకిశోర్, సహాయ కార్యదర్శి భవాని శంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

యోగాతో రుగ్మతలు దూరం

- కలెక్టర్ టీఎస్ చేతన్



యోగా చేస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

కదిరి: యోగా సాధనతో శారీరక, మానసిక రుగ్మతలు దూరమవుతాయని కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. బుధవారం పట్టణంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వీధిలో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరితో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. మధుమేహం, అధిక రక్తపోటు శ్వాసకోశ వ్యాధులు వంటి వాటిని అదుపు చేయడంలో యోగా ఎంతో సాయపడుతుందన్నారు. ఇందుకోసం ప్రశాంతమైన వాతావరణాన్ని ఎంచుకుంటే మంచిదన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖపట్నంలో జరగనున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో 5 లక్షల మంది పాల్గొనే అవకాశం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... మనసు, శ్వాస, వ్యాయామమే యోగా అన్నారు. రోజూ యోగా సాధన చేస్తే అనేక రుగ్మతలకు దూరంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నీసా, వైస్ చైర్మన్లు రాజశేఖరాచారి, సుధారాణి, ఆర్డీఓ శర్మ, టూరిజం అధికారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో కలిసి కవాతు నిర్వహిస్తున్న ప్రజలు



పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి హిందూపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీఎన్ దీపిక



పుట్టపర్తిలో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డితో కలిసి ర్యాలీలో కదం తొక్కుతున్న జనం

వంచనపై ప్రజాగర్జన

చంద్రబాబు ఏడాది పాలనపై ప్రజాగ్రహం పెల్లుబుకింది. సీఎం డౌన్.. డౌన్ నినాదం హోరెత్తింది. కూటమి సర్కార్ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా ఊరూవాడా ఏకమైంది. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన 'వెన్నుపోటు దినం'లో ప్రజాగర్జన వినిపించింది. ప్రజలు స్వచ్ఛందంగా తరలిరాగా.. పట్టణాలన్నీ జనసాగరాలను తలపించాయి. పార్టీ శ్రేణులు కదం తొక్కగా.. వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడింది.

- చంద్రబాబు అసమర్థ పాలనపై పెల్లుబుకిన ఆగ్రహం
- కూటమి ఏడాది పాలనపై వెల్లువెత్తిన వ్యతిరేకత
- ఊరువాడా కదం తొక్కిన జనం.. నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు
- అడుగడుగునా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- వైఎస్సార్ సీపీ 'వెన్నుపోటు దినం' గ్రాండ్ సక్సెస్



'వెన్నుపోటు దినం' సందర్భంగా పెనుకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉషశ్రీచరణ్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

సాక్షి, పుట్టపర్తి

అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చి...ఏడాదిగా ఉలుకూపలుకూ లేకుండా ఉన్న చంద్రబాబు సర్కార్‌ను మేల్కొలిపేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం జిల్లాలో విజయవంతమైంది. అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ శ్రేణులు కదం తొక్కారు. స్వచ్ఛందంగా తరలి వచ్చిన జనంతో ర్యాలీలు నిర్వహించి.. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. చంద్రబాబు మోసంపై దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.

పుట్టపర్తిలో జనం కవాతు..

వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజకీయ సలహా కమిటీ సభ్యుడు, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఆధ్వర్యంలో వేలాది మంది జనం భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

పెనుకొండలో జన ప్రభంజనం..

మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో యువకులు, రైతులు, మహిళలు, నిరుద్యోగులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం వరకూ సాగింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని ఏఓ గిరిధర్‌నాయక్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

నినాదాలతో దద్దరిల్లిన ధర్మవరం..

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేతిరెడ్డి నివాసం నుంచి ప్రారంభమైన ర్యాలీ కాలేజీ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, పీఆర్‌టీ సర్కిల్ మీదుగా ధర్మవరం ఆర్డీఓ కార్యాలయం వరకూ సాగింది. ర్యాలీలో జనం 'సీఎం డౌన్‌డౌన్'.. హామీల బాబు..అమలు ఎక్కడంటూ నినాదాలతో హోరెత్తించగా.. ధర్మవరం దద్దరిల్లింది. అనంతరం ఎన్నికల హామీలు అమలు చేయాలని ఆర్డీఓ మహేశ్‌కు వినతిపత్రం అందజేశారు.

హిందూపురం.. జనసాగరం..

నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీఎం.. డౌన్ డౌన్... పాలన చేతగాని చంద్రబాబు దిగిపోవాలని నినాదాలు చేశారు. తహసీల్దార్ వెంకటేశ్‌కు వినతి పత్రం అందజేశారు.

మడకశిరలో పెల్లుబికిన ప్రజాగ్రహం..

వైఎస్సార్ సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వైఎస్సార్ సీపీ జెండాలతో వేలాది మంది జనం చంద్రబాబు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. లేదంటే సీఎం పదవికి చంద్రబాబు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్‌కు అందజేశారు.

కదిరిలో కదం తొక్కిన జనం..

వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన ర్యాలీలో భారీగా జనం పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఈశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు.

రాప్తాడుకు కదిలివచ్చిన జనం

అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడం, వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం రాప్తాడులో నిర్వహించిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రజలకు చేసిందేమీ లేదు

అనంతరం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ విలేకరులతో మాట్లాడారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం దాదాపుగా రూ.1.50 లక్షల కోట్ల అప్పులు చేసినా...ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలను గుప్పించి ఇంత వరకు ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. పైగా ప్రశ్నించిన వారిపై కేసు బనాయించి భయాందోళనకు గురిచేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం మెడలు వంచైనా పథకాలు అమలు చేయించేలా వైఎస్సార్ సీపీ పోరాడుతుందన్నారు.



కదిరిలో నిర్వహించిన ర్యాలీలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు



మడకశిర తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



రాప్తాడులో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెంట నడుస్తున్న పార్టీ శ్రేణులు, ప్రజలు

డీఎస్సీ పరీక్షలకు వేళాయె

- రేపటి నుంచి 30 వరకు పరీక్షలు
- ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అనంతపురం డీవైఈఓ శ్రీనివాసరావు

జిల్లాలో డీఎస్సీ పరీక్ష కేంద్రాలు	8
బెంగళూరులో కేంద్రాలు	2
హాజరుకానున్న అభ్యర్థులు	45,186 మంది

అనంతపురం ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (ఏపీ మెగా డీఎస్సీ-2025) పరీక్షలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాలు ఏర్పాటు చేశారు. బెంగళూరులో రెండు కేంద్రాలు కలిపి మొత్తం డీఈఓ పరిధిలో 10 కేంద్రాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి ఈనెల 30 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. రోజూ రెండు విడతలుగా ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు సాగుతాయి. అన్ని కేంద్రాల్లోనూ పేపర్ల వారీగా మొత్తం 45,186 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. ప్రతి సెంటర్‌కూ విద్యాశాఖ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించనున్నారు. బెంగళూరులోని రెండు కేంద్రాలకు శ్రీసత్యసాయి జిల్లా నుంచి ఇద్దరు హెచ్‌ఎంలను డీఓలుగా నియమించనున్నారు.

ఏర్పాట్లు సిద్ధం

పరీక్షల నిర్వహణలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని కేంద్రాల్లోనూ ఏర్పాట్లు చేస్తున్నారు. డీవైఈఓలు కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే అత్యవసర వైద్య సాయం కోసం ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉంచనున్నారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. అభ్యర్థులు హాల్‌టికెట్, గుర్తింపుకార్డుతో పాటు గంటన్నర ముందే కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షల కేంద్రాల పూర్తి వివరాలు https://deoananthapuramu.blogspot.com వెబ్‌సైట్‌లో ఉంచారు. సందేహాలుంటే cse.ap.gov.in వెబ్‌సైట్ పరిశీలించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు తెలిపారు. హాల్‌టికెట్లలో పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు తదితరాల్లో ఏవైనా తప్పులుంటే అభ్యర్థులు వారి ఒరిజినల్ పదో తరగతి మార్కుల జాబితా, ఇతర సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లను పరీక్ష కేంద్రాల్లో ఉండే డిపార్ట్‌మెంట్ అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. వారు సవరించేందుకు న్నతాధికారులకు పంపుతారు.

అనంతపురం విద్యాశాఖ అధికారి పరిధిలోని పరీక్ష కేంద్రాలివే...

- శ్రీనివాస రామానుజం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రోటరీ పురం బుక్కరాయసముద్రం మండలం
- అనంతలక్ష్మి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ ఇటుకపల్లి, ఎస్కేయూ సమీపంలో
- శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంత పీవీసీ పైప్స్ పక్కన, హంపాపురం, రాప్తాడు మండలం
- నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషియల్ యాక్షన్ ఇండియా, చిన్మయానగర్, ఎల్ఆర్‌జీ స్కూల్ పక్కన, ప్రసన్నాయపల్లి, రాప్తాడు మండలం
- గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్‌హెచ్-44 పక్కన, గుత్తి అనంతపురం, పెద్దవడుగూరు మండలం
- సర్ సీవీ రామన్ ఇనిస్టిటూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, భారత్ పెట్రోల్ పంపు పక్కన, అనంతపురం రోడ్డు తాడిపత్రి
- పీవీకేకే ఇనిస్టిటూట్ ఆఫ్ టెక్నాలజీ, సనపరోడ్డు, రుద్రంపేట అనంతపురం రూరల్
- సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, శ్రీసత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వెనుక, ప్రశాంతిగ్రాం, పుట్టపర్తి
- బిట్‌బైటిక్ సొల్యూషన్స్, సీ348, మూడో ఫ్లోర్, ఫస్ట్‌మెయిన్, పోలీస్‌స్టేషన్ రోడ్డు, పీన్య ఫస్ట్ స్టేజ్, బెంగళూరు
- టెక్సలెన్స్ డిజిటల్ సొల్యూషన్స్, ప్రగతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిటూషన్స్, నంబరు 57, ఆచార్య డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రోడ్డు, చిక్కబనవారా, బెంగళూరు.

'సీమ' ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి



మాట్లాడుతున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి

- గోదావరి – బనకచెర్ల వల్ల రాయలసీమకు ఒరిగేదేమీలేదు
- రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి

హిందూపురం టౌన్: గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని సీఎం చంద్రబాబు చెప్పటం అనాలోచితమైన చర్య అని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి అన్నారు. అంతకంటే ముందు రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో జలసాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొజ్జ దశరథరామిరెడ్డి మాట్లాడారు. గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల కోసం రూపొందించిన పథకం తప్ప ప్రజా ప్రయోజనాలను అది నెరవేర్చలేదన్నారు.

రూ.80 వేల కోట్లు ఖర్చా...?

హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగంగ తదితర రాయలసీమ ప్రాజెక్టులు ప్రారంభించి 37 ఏళ్లు దాటినా నేటికీ రిజర్వాయర్లు, కాలువ పనులు పూర్తి కాలేదని బొజ్జ దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా ప్రాజెక్టుల ద్వారా ఒక్క ఎకరా ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రూ.40 వేల కోట్లు కావాలని, వాటికే దిక్కులేని పరిస్థితుల్లో రూ.80 వేల కోట్లు ఖర్చు చేసి గోదావరి జలాలను బనకచర్లకు తరలించి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పటంలో అర్థం లేదన్నారు. గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు కూడా కోస్తా ప్రయోజనాలు కాపాడడం కోసమే గానీ, రాయలసీమ ప్రయోజనాల కోసం కాదన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల అటు కృష్ణా జలాల్లోనూ కోత పడే ప్రమాదం ఉందన్నారు.

హంద్రీ–నీవాకు లైనింగ్ రద్దు చేయాల్సిందే..

రాయలసీమలో 90 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా సీఎం చంద్రబాబు ప్రతి ఎకరాకు నీళ్లిస్తానని చెబుతున్నారని, ఎలా ఇస్తారో చెప్పాలని బొజ్జ దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. రాయలసీమ అభివృద్ధికి తన దగ్గర బ్లూ ప్రింట్ ఉందంటున్న సీఎం.. దాన్ని ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే హంద్రీ-నీవా మెయిన్ కాలువ లైనింగ్ రద్దుచేయడంతో పాటు పదివేల క్యూసెక్కులకు వెడల్పు చేసి పిల్ల కాలువల ద్వారా రాయలసీమలోని ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హంద్రీ-నీవా, గాలేరు-నగరి,తెలుగు గంగ తదితర రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన రూ.50 వేల కోట్లను విడుదల చేయించి యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, జల సాధన సమితి నాయకులు సడ్లపల్లె చిదంబరెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్దారెడ్డి, జమీల్, అమానుల్లా, ఆదినారాయణ, రాజశేఖర్ రెడ్డి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక నాయకులు రవి, రమణ, హరి, తిప్పే స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైకల్య పరీక్షలకు హాజరు కావాలంటూ నోటీసులు



అందుకున్న నోటీసులు చూపుతున్న దివ్యాంగ పింఛన్ లబ్ధిదారులు

బత్తలపల్లి: వంద శాతం వైకల్యమున్న వారు సైతం తిరిగి పరీక్షలకు హాజరు కావాలంటూ దివ్యాంగులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. విడతల వారీగా 50 మందికి పరీక్షలకు హాజరు కావాలని మండల వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీంతో నోటీసులు అందుకున్న పలువురు దివ్యాంగులు ధర్మవరంలోని ప్రభుత్వాస్పత్రికి బుధవారం చేరుకున్నారు. పరీక్షల పేరుతో దివ్యాంగ పింఛన్ల లబ్ధిదారులను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఈ సందర్భంగా పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

రైలు ఎక్కబోతు కిందపడి వృద్ధురాలి మృతి



నారాయణమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ముదిగుబ్బ: మండలంలోని మలకవేమల రైల్వేస్టేషన్‌లో మంగళవారం రాత్రి ఓ వృద్ధురాలు ప్యాసింజర్ రైలు ఎక్కబోతూ అదుపు తప్పి కింద పడి మృతి చెందింది. మృతురాలిని ధర్మవరంలోని యర్రగుంటకు చెందిన నారాయణమ్మ (80)గా గుర్తించినట్లు జీఆర్పీ ఎస్‌ఐ రహీం తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



పోలీసులు సీజ్ చేసిన ట్రాక్టర్

బత్తలపల్లి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం బత్తలపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని గరిశలపల్లి పరిసర ప్రాంతంలోని చిత్రావతి నది నుంచి రామాపురం గ్రామానికి చెందిన వీరనారప్ప ఇసుకను అక్రమంగా ధర్మవరానికి తరలిస్తున్నట్లుగా గుర్తించారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి, స్టేషన్‌కు తరలించారు.

రైతులపై సోలార్ పిడుగు

- మడకశిర, హిందూపురం నియోజకవర్గాల్లో జోరుగా సర్వేలు
- రైతులకు తెలియకుండానే వారి భూముల్లో వివరాల సేకరణ
- భూములు ఇచ్చేది లేదంటూ అన్నదాతల ఆందోళనలు



భూములను సేకరించొద్దంటూ అగళి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు (ఫైల్)

అగళి: 'మీ భూములు.. మా వ్యాపారం' అంటూ రైతులపై కూటమి సర్కార్ సోలార్ పిడుగులు కురిపిస్తోంది. సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటు పేరుతో వేలకు వేల ఎకరాల భూ సేకరణకు సిద్ధమైంది. ఈ క్రమంలో పంటల సాగుకు అనువుగా ఉండే భూములను సైతం స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేసింది.

రెండు నియోజకవర్గాల్లో 20 వేల ఎకరాలు

మడకశిర, హిందూపురం నియోజకవర్గాల పరిధిలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు దాదాపు 20 వేల ఎకరాల భూ సేకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇందులో అగళి మండలంలో పి బ్యాడగేర 66 ఎకరాలు, హెచ్ డీ హళ్లి రెవెన్యూ పరిధిలో 2440 ఎకరాలు, ఇనగలూరులో వెయ్యి ఎకరాలు, రావుడి పంచాయతీలో 1,500 ఎకరాల భూములను సేకరించేందుకు పరిశీలించారు. హిందూపురం మండలంలో మలుగూరు, చలివెందుల, రాచేపల్లి, మీనకుంటపల్లి ప్రాంతాల్లో 2,500 ఎకరాలు, లేపాక్షి మండలం కొండూరు, లేపాక్షి ప్రాంతాల్లో 2 వేల ఎకరాలు, మడకశిర మండలం హరేసముద్రం, బుల్లసముద్రం, క్యాంపురం, రాయపురం, ఉప్పిడిపల్లి, మనూర ప్రాంతాల్లో 5వేల ఎకరాలు, రొళ్ల మండలంలో 2,500 ఎకరాలు, గుడిబండ మండలంలో 2వేల ఎకరాల స్వాధీనం లక్ష్యంగా అధికారులు కార్యాచరణ చేపట్టారు.

సాగు భూములే లక్ష్యంగా..

సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుకు ప్రధానంగా బీడు భూములను ఎంపిక చేయాల్సి ఉండగా... ఇందుకు విరుద్ధంగా సారవంతమైన సాగు భూములను అధికారులు గుర్తిస్తున్నారు. ఇందుకు సంబంధించిన సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. విషయం తెలుసుకున్న రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. సాగు భూములను వదిలి వేయాలంటూ ఇప్పటికే ఎక్కడికక్కడ రైతులు ఆందోళనలు చేపట్టి నిరసనలు వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వంలో కనికరం లేకుండా పోయింది. రైతులకు తెలియకుండానే వారి భూముల్లో అధికారులు సర్వే ప్రక్రియ చేపట్టారు. బీడు భూములను మాత్రమే గుర్తిస్తున్నట్లుగా నమ్మబలుకుతూ.. వాటికి సమీపంలో ఉన్న రైతుల పంట పొలాలనూ సర్వే చేసి గుర్తిస్తున్నారు. దీంతో ఈ ప్రక్రియ పూర్తి కాగానే రైతుల నుంచి ఆ భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కొంటుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఫలితంగా వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న వందలాది కుటుంబాలు బతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లక తప్పదని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లీజులో తిరకాసులెన్నో..

సోలార్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో రైతుల భూములను లీజు పేరుతో కంపెనీ చేతుల్లో పెట్టేందుకు కూటమి సర్కార్ సిద్ధమైంది. ఈ ప్రక్రియతో ఆయా భూములపై తమకు తెలియకుండానే హక్కును రైతులు కోల్పోనున్నారు. లీజు తర్వాత ఆర్బిట్రేషన్ కోసం రైతులు ఢిల్లీకి వెళ్లలేని పరిస్థితి. లీజుకు తీసుకున్న భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి కంపెనీ యాజమాన్యం రుణాలు పొందే వెసులుబాటు ఉంది. కంపెనీ తీసుకున్న రుణాలు చెల్లించకపోతే ఆ భారం రైతులపై పడుతుంది. లీజు తర్వాత ఆ భూములు సాగు యోగ్యత కోల్పోతాయి. అందులోని సోలార్ సామగ్రిని ఎవరు తొలగించాలి. ఎక్కడ పడేయాలి. వీటికి అయ్యే ఖర్చును ఎవరు భరించాలి అనే విషయాలేవీ ఎంఓయూలో ఉండవు. వీటిపై రైతులకు అవగాహన కూడా ఉండదు. ఆఖరుకు లీజు ముగిసిన తర్వాత పొలం విక్రయించుకోవాలన్నా కుదరదు. కంపెనీ లీజు పొడించాలనుకుంటే రైతు ఒప్పుకుని తీరాల్సిందే. ఈ లెక్కన రైతుకు 20 ఏళ్ల తర్వాత కూడా తన భూమిపై హక్కు ఉండదని స్పష్టమవుతోంది.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు భూసేకరణ ఇలా..

మండలం	భూసేకరణ లక్ష్యం
అగళి	6 వేల ఎకరాలు
మడకశిర	5 వేల ఎకరాలు
హిందూపురం	2,500 ఎకరాలు
లేపాక్షి	2వేల ఎకరాలు
గుడిబండ	2 వేల ఎకరాలు
రొళ్ల	2,500 ఎకరాలు


జీవనోపాధులు దెబ్బతింటాయి



వ్యవసాయం తర్వాత పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నాం. సారవంతమైన మా భూములను స్వాధీనం చేసుకుంటే వ్యవసాయంతో పాటు మేకలు, గొర్రెలు, ఆవులు లాంటి వాటికి మేత దొరకకుండా పోతుంది. మా జీవనోపాధులు దెబ్బతింటాయి. సాగు భూములను కాకుండా బీడు భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

– రైతు లోకేష్, కోమరేపల్లి, అగళి మండలం

భూములిచ్చి కూలికి వెళ్లాలా?



నాకున్న పొలంలో వ్యవసాయం చేస్తూ ఓ రైతుగా సగర్వంగా బతుకుతున్నా. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు లీజుకు ఇచ్చి మేము కూలి పనులకు పోవాలా? సోలార్ ప్లాంటు ఏర్పాటు పేరుతో మా భూములన్నీ చదును చేస్తే 20 ఏళ్ల తర్వాత పంటలు ఎలా సాగు చేయగలుగుతాం.

– రైతు యల్లప్ప, గాయత్రి కాలనీ గ్రామం, అగళి మండలం

రైతుల అనుమతితోనే స్వాధీనం



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమునలు పరిశీలిస్తున్నాం. అనుమతి లేకుండా ఏ ఒక్క రైతు భూమినీ స్వాధీనం చేసుకోం. భూ సేకరణ ఏదైనా ఉంటే ముందుగా హక్కుదారుడికి తెలియజేస్తాం.

– సుబ్బరావు, తహసీల్దార్, అగళి మండలం

సర్వే పక్కాగా చేపట్టాలి



జనాభా నిర్వహణ విధానం వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

పుట్టపర్తి టౌన్: జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై చేపట్టిన సర్వే జిల్లాలో పక్కాగా సాగాలని కలెక్టర్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో 'జనాభా నిర్వహణ విధానం'పై ప్రభుత్వం రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జనాభా సమతుల్యతే లక్ష్యంగా చేపట్టిన సర్వేను సచివాలయ సిబ్బంది ఈనెల 20వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య సేవలో మెరుగుదల, పిల్లలు, మహిళలు, వృద్ధులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తొమ్మిది ప్రశ్నలు సర్వేలో అడుగుతుందని, ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఓ విజయకుమార్ తోపాటు అధికారులు పాల్గొన్నారు.

యోగాంధ్ర నిర్వహణకు స్థల పరిశీలన



ఆలయ ఆవరణలో స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ అభిషేక్‌కుమార్

లేపాక్షి: ఈ నెల 21న జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం లేపాక్షిలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ స్థల పరిశీలన చేపట్టారు. వీరభద్రస్వామి ఆలయం ఆవరణతో పాటు ఆలయం ఎదుట ఉన్న పార్కులు, నంది విగ్రహం ప్రాంతాలను పరిశీలించారు. కలెక్టర్‌తో చర్చించిన అనంతరం వీటిలో అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, డీటీ కుమారస్వామిరెడ్డి, వీఆర్వో రమేష్, ఏఎస్‌ఐ షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను సహించం

- 'చిత్రావతి' సమీప ప్రాంతాల్లో ఆర్డీఓ తనిఖీలు
- 9 టిప్పర్లు, 3 ట్రాక్టర్లపై జరిమానా



ఇసుక అక్రమంగా తరలిస్తున్న వాహనాలకు జరిమానా విధిస్తున్న ఆర్డీఓ మహేష్

ధర్మవరం అర్బన్: ఇసుక అక్రమ రవాణాను సహించబోనని ఆర్డీఓ మహేష్ అన్నారు. బుధవారం ఆయన చిత్రావతి నది పరివాహక ప్రాంతాలైన ఉప్పలపాడు, పీసీరేవు, సీసీరేవు పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేని ప్రాంతంలో ఇసుకను తవ్వి తరలిస్తున్న 9 టిప్పర్లు, 3 ట్రాక్టర్లకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ... చిత్రావతి నది ఒడ్డున ఇసుకను అక్రమంగా తవ్వినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోసారి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వాహనాలను జప్తు చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో మైనింగ్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'రెడీనెస్' గోల

అనంతపురం ఎడ్యుకేషన్: బదిలీల ప్రక్రియ ముగియక ముందే గురువారం నుంచి పాఠశాలల్లో రెడీనెస్ (పాఠశాలల సంసిద్ధత) కార్యక్రమాలు చేపట్టాలంటూ ఉపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. వాస్తవానికి బదిలీల షెడ్యూలు ఈ నెల 10, 11 తేదీల నాటికి పూర్తయి 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ సాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రెడీనెస్ కార్యక్రమం చేపట్టాలంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్వర్లుపై ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. కాగా, రెడీనెస్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని బుధవారం సాయంత్రం డీఈఓ ప్రసాద్ బాబును ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేర్వేరుగా కలిసి విన్నవించారు. డీఈఓను కలిసిన వారిలో నీలూరి రమణారెడ్డి, రామాంజనేయులు, సూర్యుడు, మల్లికార్జున సురేష్ కుమార్, రాయల్ వెంకటేష్, ఎస్. సిరాజుద్దీన్, సర్దార్ వలి, సతీష్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటరత్నం ఉన్నారు.

వాయిదాపై స్పష్టత లేమి

గురువారం నుంచి చేపట్టాల్సిన రెడీనెస్ ప్రోగ్రాంను వాయిదా వేసినట్లు ఉపాధ్యాయ సంఘాల గ్రూపుల్లో ప్రచారం జరిగింది. రాష్ట్ర అధికారుల పేరుతో వైరల్ కావడం గమనార్హం. అయితే జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం రాత్రి 11 గంటలు దాటినా దీనిపై స్పష్టత ఇవ్వలేదు.

యువతకు ఉచిత శిక్షణ

అనంతపురం అగ్రికల్చర్: ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు కంప్యూటర్ కోర్సులపై శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ మేరకు ఆ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవీ మల్లారెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బేసిక్స్ కంప్యూటర్ స్కిల్స్, ఎంఎస్ ఆఫీసు, లైఫ్ స్కిల్స్, వర్క్‌ప్లేస్ ఎథిక్స్, బేసిక్స్ స్పోకెన్ ఇంగ్లీషు, కస్టమర్ రిలేషన్‌షిప్ స్కిల్స్ తదితర అంశాలపై 60 రోజుల పాటు శిక్షణ ఉంటుంది. ఇంటర్, డిప్లొమా పాస్, డిగ్రీ, ఇంజనీరింగ్ పాస్ లేదా ఫెయిల్ అయి.. 20 నుంచి 35 సంవత్సరాల వయసున్న వారు అర్హులు. శిక్షణా కాలంలో మధ్యాహ్న భోజన వసతి ఉంటుంది. శిక్షణ తర్వాత సర్టిఫికెట్‌తో పాటు వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. పూర్తి వివరాలకు అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియం ఎదురుగా ఉన్న ఎకాలజీ సెంటర్ కార్యాలయం లేదా 73969 50345, 77807 52418లో సంప్రదించవచ్చు.

అనంతపురం–బెంగళూరు రైలు ప్రారంభం



రైలును ప్రారంభించిన ఎంపీ అంబికా

అనంతపురం సిటీ: అనంతపురం–బెంగళూరు మధ్య ప్యాసింజర్ రైలును బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సునీత, డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌తో కలసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పచ్చ జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అనంతపురం నుంచి బెంగళూరుకు రూ.50కే చేరుకోవచ్చన్నారు. 12 బోగీలుంటాయన్నారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో వాటరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని డీఆర్ఎంకు సూచించారు. మెమూ రైలు సాయంత్రం బెంగళూరు నుంచి అనంతపురానికి బయలుదేరేలా చూడాలని ఎమ్మెల్యే సునీత కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ గుత్తా కేశవ నాయుడు, సౌత్ సెంట్రల్ రైల్వే డీజీఎం ఉదయ్‌నాథ్, రైల్వే సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డీఓఎం శ్రవణ్ కుమార్, సీనియర్ డీఈఈ సుదర్శన్‌రెడ్డి, ఏడీఆర్ఎం సుధాకర్, అనంతపురం రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

9న రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రం ప్రారంభం

అనంతపురం: జేఎన్‌టీయూ (ఏ)లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ ప్రాంతీయ కేంద్రాన్ని ఈ నెల 9న సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో జేఎన్‌టీయూ(ఏ) పాలక భవనాన్ని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ బుధవారం పరిశీలించారు. అడ్మిన్ బిల్డింగ్‌లో క్లీనింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ పనులు, అవసరం మేరకు ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ వి.రాజగోపాల్, జేఎన్‌టీయూ అనంతపురం ప్రొఫెసర్ పీఆర్ భానుమూర్తి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప రెడ్డి పాల్గొన్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



తాడిపత్రి రూరల్: మండలంలోని చల్లవారిపల్లి వద్ద బుధవారం రైలు కింద పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని రైల్వే ఎస్‌ఐ నాగప్ప తెలిపారు. అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించామన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. వయస్సు 40సంవత్సరాలు ఉంటుందని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని కోరారు.

పేదోడి ఆకలి తీరాలంటే జగన్ సీఎం కావాలి

- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్‌బాబు



మాట్లాడుతున్న సుధాకర్‌బాబు

తాడిపత్రి టౌన్: పేదోడి ఆకలి తీరాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్‌బాబు అన్నారు. వైఎస్ జగన్‌ను సీఎంగా చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో బుధవారం జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... ఎన్నికల వాగ్దానాల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా సీఎం చంద్రబాబు అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఈ వెన్నుపోటును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు. తాడిపత్రిలో అప్రజాసామ్యం రాజ్యమేలుతోందన్నారు. ఇక్కడ పోలీస్ వ్యవస్థ లేదన్నారు. ప్రజాస్వామ్యం అనేది కంటికి కూడా కనిపించదన్నారు. వింత పోకడలు, విచిత్ర పోకడలతో ఇక్కడ రాక్షస రాజ్యం నడుస్తోందన్నారు. వ్యవస్థలను అడ్డుపెట్టుకుని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అక్రమంగా నిర్బంధిస్తున్నారన్నారు. నిర్బంధాలను ఛేదించుకుని ఏదో ఒక రోజు పెద్దారెడ్డి బయటకు రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదల రమేష్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలత, యువ నేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఫయాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

బంగారు వ్యాపారిని బురిడీ కొట్టించిన 'కిలేడీ'

కణేకల్లు: స్థానిక ఓ బంగారు వర్తకుడిని ఓ మహిళ మోసగించి 5 గ్రాముల బంగారు గొలుసుతో ఉడాయించింది. పోలీసులు తెలిపిన మేరకు... మంగళవారం కణేకల్లులోని ఆర్కే జువెలర్స్‌కు ఓ మహిళ వెళ్లి 5 గ్రాముల గోల్డ్‌చైన్ కావాలని అడిగింది. దీంతో దుకాణంలో పనిచేస్తున్న వారు చూపించగా అందులో ఒకదానిని ఎంపిక చేసుకుని ఫోన్‌పే ద్వారా డబ్బు పంపుతానని తెలిపింది. క్యూఆర్ కోడ్ స్కానర్‌ను చూపితే తన వద్ద డబ్బు లేదని తన భర్త ఫోన్‌పే ద్వారా పంపుతాడని తెలిపి ఫోన్ నంబర్ తీసుకుని భర్తకు మెసేజ్ చేసింది. అనంతరం రూ.45 వేలు ఫోన్ పే ద్వారా పంపినట్లు దుకాణం యజమాని వంశీ ఫోన్‌కు టెక్ట్స్ మెసేజ్ వచ్చింది. దీనికి సంబంధించి తాను వాట్సాప్ ద్వారా అందుకున్న స్క్రీన్ షాట్‌ను సదరు మహిళ చూపించడంతో దుకాణం యజమాని బంగారు చైన్‌ను ఆమెకు అప్పగించాడు. మరుక్షణమే ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది. బుధవారం ఫోన్‌పే హిస్టరీని పరిశీలించిన యజమాని తన ఖాతాలో రూ.45 వేలు జమ కాకపోవడంతో మోసపోయినట్లుగా నిర్ధారించుకుని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, సదరు మహిళ ఉరవకొండలోనూ ఇదే తరహాలో మోసానికి పాల్పడినట్లుగా సమాచారం.

6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లేపాక్షి: జవహర్ నవోదయ విద్యాలయంలో 2026–27 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 సంవత్సరంలో గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూలై 29వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష డిసెంబర్ 13వ తేదీన జరుగుతుందన్నారు. దరఖాస్తులు వెబ్‌సైట్ www.navodaya.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

B.Sc (Nursing) అడ్మిషన్స్

B.Sc (Nursing) లో జాయిన్ కావడానికి On-Line Last Date June - 20th. Government సీట్స్ కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. AP Nursing Cet అనే ఎంట్రన్స్ రాసి క్వాలిఫై కావాలి. ఫ్రీ ఎడ్యుకేషన్, ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర: G. మురళి, 9030661651, అనంతపురం. [A-1632]

REAL ESTATE

FOR SALE

ధర్మవరం పట్టణం, యర్రగుంట్ల సర్కిల్ నందు రన్నింగ్‌లో ఉన్న ల్యాబ్ ఫార్మసీ, క్లినిక్ అమ్మకానికి కలదు. MBBS DOCTORS కి అనుకూలం సెల్ :9885985277 [SCA25004442]

SERVICES

BUSINESS OFFER

అనంతపురం నందు మంచి రన్నింగ్ Business ఉన్న చికెన్ సెంటర్ Good Will కి ఇవ్వబడును. సంప్రదించండి : సెల్ : 9642963863. [SCA25004570]



WANTED

తాడిపత్రి హాస్పిటల్ లో పని చేయుటకు క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ & నర్సులు అర్జెంటుగా కావలెను. సంప్రదించండి : సెల్ : 7416964894. [SCA25004530]

Wanted full time / part time warden for IIT Coaching Centre. Venue: Anantapur, Near PVKK Engineering College. Contact: 7337006839. [SCA25004572]

కేర్ టేకర్స్ (M/F), నర్సులు, ఆయాలు, విజయవాడలో పేషెంట్ల ఇళ్ళ వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆత్యధిక జీతం+వ+భో. ఏజెంట్ కమీషన్ 6 వేలు. ✆ 91608 35559, 78158 35561. [B-83]

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్ ప్రా నందు పనిచేయుటకు, అనుభవం గల టెలికాలర్స్ (స్త్రీలు) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టీమ్‌తో వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్‌డ్ జీతం ఇవ్వబడును. అడ్రస్: 1వ ఫ్లోర్, సహారా అపార్ట్‌మెంట్, బళ్ళారి రోడ్, ATP.సెల్: 9989452444, 8919159081. [A-1638]

Airtel Wifi అనంతపురం పట్టణం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం : 16,500 + ఇన్సెంటివ్స్, ఆండ్రాయిడ్ ఫోన్ + బైక్ + డ్రైవింగ్ లైసెన్స్ ఉండవలెను. సంప్రదించండి : ఉమామహేశ్వర రెడ్డి సెల్ : 9000029003 [SCA25004469]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రిక్వెస్ట్ కాస్త కంపల్సరీ అయింది

- ఉపాధ్యాయులకు చుక్కలు చూపిస్తున్న బదిలీల సాఫ్ట్‌వేర్
- రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకుంటే 'కంపల్సరీ'గా చూపిస్తున్న వైనం
- సాయంత్రం 5 గంటలకు గడువు ముగియడంతో టీచర్లలో గుబులు

- తాడిపత్రిలోని ప్రభుత్వ స్కూల్‌లో పని చేస్తున్న బయాలజీ సైన్స్ టీచరు మరో 8 నెలల్లో ఉద్యోగ విరమణ పొందనున్నారు. నాలుగేళ్లుగా ఆమె ఈ స్కూల్‌లోనే పనిచేస్తున్నారు. ఆమె సబ్జెక్టుకు సంబంధించి అనంతపురంలో ఖాళీలు ఉండడంతో రిక్వెస్ట్ బదిలీ కింద దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం వెబ్ ఆప్షన్లు ఇచ్చే క్రమంలో అనంతపురం స్కూళ్లు మాత్రమే ఆప్షన్ ఇచ్చి తర్వాత తాను పని చేస్తున్న స్కూల్ కనబరిచి సబ్‌మిట్ చేయబోతే సిస్టం అంగీకరించలేదు. తప్పనిసరి బదిలీల టీచర్లు లాగానే జిల్లాలో మీ సబ్జెక్టులో ఉన్న అన్ని ఖాళీలకు ఆప్షన్ ఇచ్చుకోవాలంటూ సూచన కనిపించింది.
- కంబదూరు మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో పని చేస్తున్న సోషల్ టీచరు, బొమ్మనహాళ్ మండలం డి.హొన్నూరు జెడ్పీహెచ్ఎస్‌లో పని చేస్తున్న హిందీ టీచరు రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి కూడా తప్పనిసరి బదిలీ కింద ఉన్నారని... జిల్లాలో మీ సబ్జెక్టులో ఉన్న ఖాళీలన్నింటికీ దరఖాస్తు చేసుకోవాలంటూ చూపించింది. వీరే కాదు పదుల సంఖ్యల్లో స్కూల్ అసిస్టెంట్లకు ఈ సమస్య ఎదురైంది.



వినతిపత్రాలను పరిశీలిస్తున్న డీఈఓ ప్రసాద్‌బాబు

అనంతపురం ఎడ్యుకేషన్: బదిలీలకు సంబంధించి అందుబాటులోకి తీసుకువచ్చిన సాఫ్ట్‌వేర్ ఉపాధ్యాయులకు చుక్కలు చూపిస్తోంది. ఒకే స్కూల్‌లో 8 ఏళ్ల సర్వీస్ పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావాల్సిందే. కనీసం రెండేళ్ల సర్వీస్ పూర్తయిన వారు రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తప్పనిసరిగా బదిలీ అయ్యే టీచర్లు వారు పని చేసిన స్కూల్ కాకుండా ఉమ్మడి జిల్లాలో ఉన్న ఖాళీలన్నీ ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్ ఇచ్చుకోవాలి. రిక్వెస్ట్ బదిలీల కోసం దరఖాస్తు చేసుకునే వారు.. వారు పని చేస్తున్న స్కూల్ కంటే కూడా ఇంకాస్త సౌకర్యంగా ఉన్న స్కూళ్లు మాత్రమే ఆప్షన్ ఇచ్చి...చివరగా తాను పని చేస్తున్న స్కూల్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. ఆప్షన్లు ఇచ్చుకున్న స్కూళ్లు రాకపోతే... చివరకు పని చేస్తున్న స్కూల్‌నే నిర్ధారిస్తారు. అయితే రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకున్న వారికి కూడా తప్పనిసరి బదిలీ కింద చూపుతుండడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది. సాఫ్ట్‌వేర్ రూపకల్పనలో లోపమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. దీంతో పలువురు నగరంలోని శారదా స్కూల్‌కు పరుగులు తీసి డీఈఓ ప్రసాద్‌బాబు వద్ద తమగోడు వెళ్లబోసుకున్నారు.

సాయంత్రం 5 గంటలకు ముగిసిన ఆప్షన్లు..

స్కూల్ అసిస్టెంట్ల బదిలీల్లో భాగంగా వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకునేందుకు బుధవారం సాయంత్రం 5 గంటలకు గడువు ముగిసింది. అప్పటికి వీరి సమస్య పరిష్కారం కాలేదు. తప్పనిసరి బదిలీ టీచర్లు లాగా ఎక్కడపడితే అక్కడికి బదిలీ అవుతామనే ఆందోళన రిక్వెస్ట్ బదిలీ ఉపాధ్యాయుల్లో వ్యక్తమవుతోంది.

రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

కొందరు టీచర్లు రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకున్నా టెక్నికల్ సమస్య కారణంగా కంపల్సరీ బదిలీగానే చూపిస్తోంది. బాధితులు వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఎవరూ ఆందోళన చెందొద్దు. సమస్య పరిష్కారమవుతుంది.

– ఎం.ప్రసాద్‌బాబు డీఈఓ